ANDHRA JYOTI VIJAYAWADA. Regd No. H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

★ ★ ★ Telephones 74212· 74343

సంపుటి 14
సంచిక 189

విజయవాడ, జనవరి 10, 1974 గురువారం

4 పేజీలు
18 పైసలు

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక నెలకు	5-40	6-00
మూడు నెలలకు	16-20	18-00
ఆరు నెలలకు	31-40	35-00
సంవత్సరానికి	62-80	70-00

సర్క్యులేషన్ మేనేజర్,
'ఆంధ్రజ్యోతి' పో. బా. నెం.712 – విజయవాడ-10.

123096

సహారానుంచి దుమారాలు

వాషింగ్టన్, జనవరి 9—సహారా ప్రాంతంలో గత అయిదు సంవత్సరాలుగా వున్న దుర్భిక్షం ఫలితంగా సహారా ఎడారిలోని ధూళి దుమారంగా చెలరేగి అట్లాంటిక్ సముద్రం ఆవల కారిబియన్ దీవుల వరకు వెడుతున్నది.

ఈ దుమారంవల్ల వాతావరణంలో మార్పులు, సూర్యరశ్మి ప్రసారంలో మార్పులు సంభవిస్తాయని శాస్త్రవేత్తలు కనుగొన్నారు.

"అవసరమైతే మొత్తం లాకౌట్‌కు వెనుదీయబోము"

జీవితభీమా సంస్థ ఛైర్మన్ శ్రీ పూరి హెచ్చరిక

ఆందోళన ఉధృతంచేయగలమని ఉద్యోగుల నాయకుని స్పష్టీకరణ

బొంబాయి, జనవరి 9—

అవసరమైతే మొత్తం లాకౌట్‌ను ప్రకటించడానికి జీవితభీమా సంస్థ వెనుదీయబోదని, అయితే ఆ సమస్యను డివిజనల్ మేనేజర్స్‌కే విడిచిపెడతామని జీవితభీమా సంస్థ ఛైర్మన్ శ్రీ పూరి నేడు పత్రికలవారితో చెప్పారు.

ఆయన హఠాత్తుగా ఏర్పాటు చేసిన పత్రికాగోష్ఠిలో ప్రసంగిస్తూ ఢిల్లీ, మద్రాసు, బెంగుళూరు, పాట్నాలలో మూడవ తరగతి, నాల్గవ తరగతి ఉద్యోగులు భయపెట్టే పద్ధతులను అవలంబిస్తున్నారని, ఇతర ఉద్యోగులు పని చేయడం సాధ్యంగాకుండా చేస్తున్నారని తెలియజేశారు.

పని నిలుపుదల, తట్టివిసర్జనమైన సమ్మెలను, లాకౌట్లను మేనేజ్‌మెంట్ ఓర్మితో సహించదని, అయితే ఉద్యోగులు ఇంతవరకు భయపెట్టే దోరణులను అవలంబించే లాకౌట్ ప్రకటించడం మినహా ప్రత్యామ్నాయ మార్గం వుంచిపోవని శ్రీ పూరి హెచ్చరించారు.

దేశంలో 39 డివిజన్‌లు కలవని, అందులో దాదాపు సగం డివిజన్స్‌లో మాత్రమే లాకౌట్ ప్రకటించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

పాలసీదార్ల, సంస్థ, దేశశ్రేయస్సు దృష్ట్యా ఉద్యోగులు హింసా, క్రమశిక్షణారాహిత్యం, దోరణులను విడనాడగలరని తాను ఆశిస్తున్నట్లు శ్రీ పూరి చెప్పారు.

జీవితభీమా సంస్థ ఉద్యోగుల నిరసన

న్యూఢిల్లీ, జనవరి 9—ఢిల్లీ, మద్రాసు, బెంగుళూరు, పాట్నా డివిజన్లలో మూడవ తరగతి, నాల్గవ తరగతి ఉద్యోగుల విషయంలో అక్రమంగా లాకౌట్ ప్రకటించినందుకు నిరసనగా అఖిలభారత జీవితభీమాసంస్థ ఉద్యోగుల సంఘం నేడు నిరసన తెలియజేసింది.

ఈ లాకౌట్‌కు నిరసనగా నేడు ఢిల్లీ, మద్రాసు, బెంగుళూరు, పాట్నా డివిజనల్ కార్యాలయాలలో ఉద్యోగులు గంటసేపు వాకౌట్ చేశారు.

ఢిల్లీ, మద్రాసు, బెంగుళూరు, పాట్నా డివిజన్ ఆఫీసులలో మూడవ తరగతి, నాల్గవ తరగతి ఉద్యోగుల విషయంలో జీవిత భీమాసంస్థ లాకౌట్ ప్రకటించింది.

ఈ లాకౌట్ ఈ డివిజన్‌లో దాదాపు అయిదువేల మందికి వర్తిస్తుంది. 1956 లో జీవిత భీమాసంస్థను ప్రారంభించినప్పటి నుంచి లాకౌట్ ప్రకటించడం ఇదే ప్రథమం.

ఢిల్లీలో

జీవితభీమా సంస్థ మేనేజ్‌మెంట్ తన మూడవ తరగతి, నాల్గవ తరగతి ఉద్యోగుల విషయంలో ప్రకటించిన లాకౌట్ నేటి ఉదయం 5.30 గంటల నుంచి ఢిల్లీ డివిజన్‌లో అమలులోకి వచ్చింది. ఈ లాకౌట్ దాదాపు వెయ్యిమంది ఉద్యోగులకు వర్తించింది.

ఢిల్లీ డివిజన్‌లోని పది కార్యాలయాలలో నగదు వసూలు, పాలసీదార్ల సేవావిభాగం, క్లెయిమ్స్ విభాగాలలోని ఉద్యోగులకు ఈ లాకౌట్ వర్తిస్తుంది.

ఈ లాకౌట్ వర్తించిన ఆఫీసులలో ఉద్యోగులు నేటి ఉదయం 11-15 గంటల నుంచి 12-15 గంటల వరకు సమ్మెచేశారు.

ఉద్యోగులు లాకౌట్‌కు నిరసనగా ప్రదర్శనలు జరిపి, నినాదాలు చేశారు. అయితే నేటి మధ్యాహ్నంవరకు ఎట్టి అవాంఛనీయమైన సంఘటన జరగలేదు. జీవిత భీమా సంస్థ ఢిల్లీ డివిజన్ కార్యాలయాలన్నింటిలోను పోలీసు కావలిపెట్టారు.

మద్రాసులో జీవిత భీమా ఉద్యోగుల వాకౌట్

మద్రాసు, జనవరి 9—తమ డివిజనల్ ఆఫీసులో నేటి ఉదయం లాకౌట్ జరిగినట్టు తెలిసిన వెంటనే మద్రాసులోని జీవితభీమా కార్యాలయాలన్నింటిలోను పని చేస్తున్న మూడవ తరగతి, నాల్గవతరగతి ఉద్యోగులు నేడు వాకౌట్ చేసినట్టు సీనియర్ డివిజనల్ మేనేజర్ పత్రికలవారితో చెప్పారు.

ఈ లాకౌట్ మద్రాసు డివిజన్‌లో 1123 మంది ఉద్యోగులకు వర్తిస్తుంది. ఇది నేటి ఉదయం 5-30 గంటల నుంచి అమలులోకి వచ్చింది. ఈ వాకౌట్‌లో ఎంతమంది పాల్గొన్నది వెంటనే తెలియరాలేదు.

ఇక్కడ దక్షిణమండలం కార్యాలయంలోను మూడవ తరగతి, నాల్గవ తరగతి ఉద్యోగులలో 20 శాతం కార్యాలయాలకు హాజరుకాలేదు.

ఇది ఇలా వుండగా నగరంలో జీవిత భీమా కార్యాలయాలు వున్న ప్రదేశాలలో పోలీసు కమిషనర్ విశేషపహరాలు త్యాయాలు విధించారు.

బెంగుళూరులో పోలీస్ కాపలా

బెంగుళూరు, జనవరి 9—నేటిఉదయం 5-30 గంటలనుంచి జీవిత భీమా సంస్థ డివిజనల్ కార్యాలయాలలో పాక్షికంగా లాకౌట్ అమలు జరగడంతో నగరంలోని జీవితభీమా కార్యాలయాలన్నింటి చుట్టు ఖాకీ ఎక్కువ పోలీసు కావలా ఏర్పాటుచేశారు.

హైదరాబాద్‌లో

హైదరాబాద్, జనవరి 9— హైదరాబాదు నికింద్రాబాద్ జంటనగరాలలోని ఎల్. ఐ. సి. మూడు నాలుగు తరగతుల ఉద్యోగులలో తమ ముగ్గురు నాయకుల సస్పెన్షన్ వల్ల నిరసన సూచకంగా నేటి

(మిగతా 2వ పేజీలో)

నాగార్జునసాగర్ ప్రధాన కాల్వలకు నీటి సరఫరా

మార్చి 31 వరకు జరగాలని ఎం.ఎల్.ఎ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 9— నాగార్జున సాగర్ ప్రధాన కాల్వల బాగుచేత కార్యక్రమాన్ని జాయిదా వేసి, రైతులకు మార్చి 31 వ తేదీ వరకు నీరు అందజేయాలని ప్రభుత్వాన్ని కోగలు. శాసనసభ్యురాలు శ్రీమతి శివమం జయచంద్ర నెదొక ప్రకటన చేశారు.

గతంలో తాను కోరిన మేరకు ముఖ్యమంత్రి, తదితర వున్నతాధికారులు జనవరి 31వ తేదీ వరకు నీటి సరఫరాను హామీ ఇచ్చి, డిసెంబరు 31 నాటికి సరఫరా నిలిపివేసినట్లు ఆమె ఆరోపించారు.

దీనివల్ల మిర్చి, ప్రతి పంటలు 80 వేల ఎకరాలు, వేరుశనగ 45 వేల ఎకరాలు, ఇలా 2 60 000 ఎకరాలలో పంటలు దెబ్బతిన్నాయని. అక్కడి రైతులు ఆందోళన ప్రారంభం చేస్తున్నారని శ్రీమతి జయచంద్ర పేర్కొన్నారు.

రెండు కాంగ్రెసు పార్టీలకు ఉమ్మడి ఎన్నికలవ్యూహం

రూపొందించే నిమిత్తం శ్రీ కామరాజ్‌తో ఏ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి చర్చలు

మద్రాసు, జనవరి 9— ఫిబ్రవరి 24 న జరుగనున్న వున్న వుదిచ్చేరి, కోయంబత్తూరు ఎన్నికలలో అధికార పార్టీలకు ఉమ్మడి ఎన్నికల వ్యూహాన్ని రూపొందించేందుకు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీమతి మరకతం చంద్రశేఖర్ సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. కామరాజ్‌తో నేడు చర్చలు జరిపారు.

30 నిమిషాలపాటు చర్చలు జరిగిన పిమ్మట శ్రీమతి చంద్రశేఖర్ విలేకరులతో మాట్లాడుతూ శ్రీ కామరాజ్‌తో తాను జరిపిన చర్చల పరిధిని గురించి తాను కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి తెలియజేయగలనని, తరువాత ఒక నిర్ణయం గైకొనడం జరుగుతుందని వెల్లడించారు "ఇది కడపటిదపా చర్చలా?" అని అడుగగా చర్చలు కొనసాగవచ్చునని శ్రీ కామరాజ్ మీదనప్రాయంగా తెలిపారు.

వుదిచ్చేరి, తమిళనాడు ఎన్నికలలో కలసి ఎదుర్కోవాలని ప్రధాని శ్రీ కామరాజ్‌ల మధ్య ఏర్పడిన అవగాహన అనంతరం ఈ చర్చలు జరిగాయి. కడచిన కొన్ని వారాలలో సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ కామరాజ్‌తో శ్రీమతి చంద్రశేఖర్ మూడు పర్యాయాలు చర్చలు జరిపారు.

అహమ్మదాబాద్‌లో అల్లర్లు

విద్యార్థులు "కర్ఫ్యూ" అమలుజరపగా పోలీసుల కాల్పులు: బాష్పవాయు ప్రయోగం

అహమ్మదాబాద్, జనవరి 9—అహమ్మదాబాద్‌లో ఆందోళన చేస్తున్న విద్యార్థులు నేడు దరియాపూర్‌లో బస్సులపై రాళ్ళు రువ్వగా పోలీసులు కాల్పులు జరిపారు. రాకపోకలను స్తంభింపజేయడానికి విద్యార్థులు మూడు గంటలపాటు కర్ఫ్యూ విధించినప్పుడు షాపూర్ గేట్ వద్ద విద్యార్థులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

పోలీసు కాల్పులలో ఎవరైనా గాయపడినది లేదని తెలియరాలేదు.

దరియాపూర్‌లో ఒక లారీ దాన్యాల గిడ్డంగిని కొంతమంది లూటీచేసిన సందర్భంలో కాల్పులు జరిగాయి. ఆ గిడ్డంగి నుంచి లూటీచేసిన దిన్యాన్ని తీసుకొని పోతున్న అయిదుగురు స్త్రీలను పోలీసులు పట్టుకున్నారు.

ధరల పెరుగుదలకు అహమ్మదాబాద్, మోర్వీలలోని ఇంజనీరింగ్ కాలేజీల మూసివేతకు నిరసనగా విద్యార్థులు గత సోమవారం నుంచి సమ్మె చేస్తున్నారు.

పంజాబ్ ప్రభుత్వోద్యోగుల ఒకరోజు లాంఛనసమ్మె

చండీఘడ్, జనవరి 9—కడువుత్యం, వేతనాల సవరింపు కేంద్రోద్యోగులతో సమానంగా పుండాలనికోరుతూ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు నేడు ఒకరోజు లాంఛన సమ్మె జరిపారు.

అన్నిచోట్ల ఇంటి అద్దె చెల్లించాలని, నాల్గవ తరగతి ఉద్యోగులకు యూనిఫారాలు ఇవ్వాలనికూడ వారుకోరారు. సమ్మెవల్ల ప్రభుత్వ ఒపీల రాకపోకలను అవరోధం కలిగినట్టు వార్తకు తెలుపుతున్నాయి.

ఇండియాలో శ్రీలంక కొత్త హైకమిషనర్

న్యూఢిల్లీ, జనవరి 9— ఇండియాలో శ్రీలంక నూతన హైకమిషనర్ శ్రీ జస్టిన్ నిరివర్ధనే తమ అధికార నియామక పత్రాలను రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి నేడు సమర్పించారు.

డాక్టర్లు, మందులే కాదు, రోగులు కూడా లేని ఆస్పత్రి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 9— డాక్టర్లు లేని ఆస్పత్రుల గురించి, అందులోనూ కొత్తగా డాక్టర్ నియామకం నిషేధించిన తరువాత పెక్కు కథలు వింటూనే వున్నాము.

చెంచులకోసం ఉద్దేశించిన ఒక ప్రభుత్వ ఆస్పత్రి గురించి విద్యుత్శక్తి శాఖ మంత్రి శ్రీ జి. రామారావు నేడు ఒక కథ వినిపించారు. ఈ ఆస్పత్రిలో డాక్టరు లేరు, మందులు కూడా లేవని ఆయన విలేకరుల సమావేశంలో వివరించారు.

ప్రకాశం, నల్లగొండ జిల్లాలలో ఇటీవలి పర్యటనలో ప్రకాశంజిల్లా దోర్నాలలో 15 పడకల ఆస్పత్రిని ఒక దానిని మంత్రి సందర్శించడం జరిగింది. ఆస్పత్రికి అంబులెన్స్ కానీ, మరి ఎట్టి వాహనం కాని లేదని మంత్రికి ఫిర్యాదుచేశారు. చెంచు రోగులను చూడడానికి మంత్రి ఆస్పత్రిలోకి అడుగు పెట్టారు. అయితే, ఆస్పత్రిలో పడకలే లేవని ఆయనకు చెప్పారు. డాక్టర్‌కోసం అడుగగా డాక్టరు లేకుండానే ఆస్పత్రి పనిచేస్తున్నదని చెప్పారు. రోగులకు ఎవరు చికిత్స చేస్తున్నారని నర్సులను, కాంపౌండర్‌ను ప్రశ్నించారు. ఆస్పత్రిలో మందులు లేవని, అందువల్ల రోగులకు ఎవరు చికిత్స చేస్తున్నారనే ప్రశ్నే లేదని మంత్రికి తెలియజేశారు.

ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ రాజమల్లుకు అందచేసిన ఒక వోటులో శ్రీ రామారావు అయితే ఆస్పత్రిలో ఇద్దరు నర్సులు, ఒక కాంపౌండర్ మాత్రం వున్నారని వారికి పని మాత్రం పని లేదని పేర్కొన్నారు. ఆస్పత్రి భవనం కూడా శిథిలావస్థలో వున్నదని ఆయన అన్నారు.

శ్రీ రామారావు ఆ గ్రామంలోనే మరొక "ఆస్పత్రి"కూడా చూశారు. దీనిని "పటుంగ నియంత్రణ కేంద్రం" అని అక్కడివారు అంటున్నారు.

ఈ భవనాన్ని ఇంతవరకు వైద్య, ఆరోగ్య సంస్థవారు స్వాధీనం చేసుకోలేదు. భవనం నిర్మాణం పూర్తయి కొన్ని సంవత్సరాలు అయింది. ఇది కూడా పగుళ్ళతో కూలిపోవడానికి సిద్ధంగా వుందని శ్రీ రామారావు తెలియజేశారు.

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవి

శ్రీ రాయ్ నియామకాన్ని సవాలు చేసే పిటిషన్‌పై కేంద్రం అభ్యంతరాలు

న్యూఢిల్లీ, జనవరి 9—భారత ప్రధాన న్యాయమూర్తిగా శ్రీ ఎ. ఎన్. రాయ్ నియామకాన్ని సవాలుచేస్తూ వచ్చిన రిట్ పిటిషన్స్‌పై ఢిల్లీ హైకోర్టు విచారణకు కేంద్రప్రభుత్వం పెక్కు ప్రాథమిక అభ్యంతరాలు తెలిపింది. అధికారాల పరిధికి సంబంధించిన అభ్యంతరాలు, ఇతర అభ్యంతరాలు కూడా ఇందులో వున్నాయి.

ఒక పిటిషనర్ దరఖాస్తును స్వీకరించిన తరువాత నేడు ఈ అభ్యంతరాలు వెల్లడి చేయడం జరిగింది. దీని ఫలితంగా అయిదు గురు న్యాయమూర్తులుగల స్పెషల్ బెంచి విచారణను జనవరి 21 వ తేదీకి వాయిదా వేసింది.

పిటిషనర్, తమ దరఖాస్తులో కేంద్ర ప్రభుత్వం పత్రాలను కోర్టుకు సమర్పించాలని, ప్రధానికి, ప్రధాన న్యాయమూర్తికి, న్యాయశాఖ మంత్రికి ప్రశ్నావళి ఇవ్వాలని కోరారు.

ఈ సందర్భంగా ప్రాథమిక "అధికార పరిధి" సంబంధించిన ప్రశ్నలు, ప్రధాన న్యాయమూర్తి విషయంలో వివక్ష జరిగినట్టు ఆరోపించే రిట్‌వల్ల ఏర్పడగల పరిణామాలను పరిశీలించాలని అటార్నీజనరల్ నిరేన్ డే కోర్టువారిని కోరారు.

దీనికితోడు ఈ సందర్భంగా కోర్టులో సమర్పించాలని కోరిన పత్రాలు ప్రధాన్యానికి సంబంధించిన రహస్యపత్రాలు అయి నందున ముందు అభ్యంతరాలపై విచారణ జరపాలని శ్రీ డే సూచించారు.

కోర్టు పిటిషన్స్‌ను, దరఖాస్తు కూడా చేపట్టినప్పుడే జనవరి 21వ తేదీన విచారిస్తుంది.

లోకం తీరు

"తెల్లవార్లూ వీధిలో ముగ్గులు పెట్టి అమ్మ ఇప్పుడే ముసుగు పెట్టుకుని పడుకుంది. మీరు లేస్తే పంట చెయ్యమంది."

ఢాకాలో ఇండియా, బంగ్లాదేశ్ అధికారుల సమావేశం ప్రారంభం

ఢాకా, జనవరి 9—ఇండియా, బంగ్లాదేశ్‌లమధ్య మూడురోజుల అధికారులస్థాయి చర్చలు నేడిక్కడ ప్రారంభమైనవి. ఈ చర్చలలో బంగ్లాదేశ్‌లో చిక్కుకొనిపోయిన పాకిస్తాన్ తరలింపు మందకొడిగా జరుగుతున్న విషయం ప్రధానంగా చర్చకు రాగలదు.

ఉభయులకు అన్నిదాయకమైన అంశాల గురించి, ఉపఖండంలో శాంతి పరిణామాల గురించి కూడా వీరు చర్చలు జరపగలరని అనుకుంటున్నారు.

ఈ చర్చలలో పాల్గొంటున్న భారత ప్రతినిధి వర్గానికి విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్ నాయకత్వం వహిందగా, బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఎనాయత్ కరీమ్ ఆ దేశం ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తున్నారు.

పాకిస్తాన్‌నుంచి బెంగాలీలు, ఇండియా నుంచి పాకిస్తాన్ యుద్ధ ఖైదీలు తరలింపు సంబంధ ప్రతికరంగా జరుగుతున్నవని అధికారులు భావిస్తున్నారు. అయితే బంగ్లాదేశ్ నుంచి పాకిస్తానీల తరలింపు మందకొడిగా సాగుతున్నదని వారు అభిప్రాయపడుతున్నారు.

"విరాళాలవల్ల పాల ధరలు హెచ్చించలేదు"

ప్రెసిడెంట్ నిక్సన్ ప్రకటన

వాషింగ్టన్, జనవరి 9— 1971 లో పాలధరల పెరుగుదలకు నిక్సన్ చేసిన ఉత్తర్వు, ఎన్నికల ప్రచారానికి లభించిన విరాళాలవల్ల చేసినదికాదని రాజకీయ పరిశీలనలో చేసినదేనని వైట్‌హౌస్ నిన్న ప్రకటించింది.

వైట్ హౌస్ శ్వేతపత్రాలు విడుదల చేస్తూ, పాలధర హెచ్చింపు ఉత్తర్వుకు, అంతర్రాష్ట్రీయ టెలిఫోన్, టెలిగ్రాఫ్ సంస్థపై నేను పరిష్కారానికి తాను గైకొన్న చర్యలకు ఎన్నికల ప్రచార విరాళాలు కారణమన్న అంశాన్ని నిక్సన్ ఖండించారు.

ఈ రెండు అంశాలపై వలు సార్లు ఖండించడం జరిగింది. ఇవి పూర్తిగా అసత్యాలని పేర్కొన్నారు.

మండపేటలో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, జనవరి 9— తూర్పు గోదావరి జిల్లా మండపేట గ్రామంలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు నేటి ఉదయం ఘన స్వాగతం లభించింది. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ వి. వెంకటనారాయణ, శ్రీ నాగి సూర్యనారాయణరాజు, శ్రీ ఇందుపల్లి సత్యనారాయణమూర్తి ప్రస్తుతులు ముఖ్యమంత్రి వెంట వున్నారు.

మార్కులీ వార్కు వద్ద జరిగిన అభినందన సభలో శ్రీ వెంకటరావు ప్రసంగించారు. స్థానిక శాసనసభ్యులు శ్రీ రామకృష్ణ చౌదరి స్వాగతం చెప్పారు. తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు కార్యదర్శి శ్రీ వల్లూరి సుబ్బారావు ముఖ్యమంత్రికి ఒక మెమొరాండం సమర్పిస్తూ, సరసమైన ధరలకు రైతులకు ఎరువులు అందేలా చూడాలని కోరారు. నాలుగైదు రోజులలో ఎరువుల సరఫరా విషయంలో తాను ఒక నిర్ణయం గైకొనగలనని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రికి పెక్కు సంఘాలు తమ కోర్కెలు తెలియజేస్తూ మెమొరాండాలు సమర్పించారు. శ్రీ రామకృష్ణ చౌదరి వందన సమర్పణ చేశారు.

తరువాత ముఖ్యమంత్రి అమలాపురం బయలుదేరి వెళ్ళారు.

విజయవాడలో వెండి బంగారంకొట్లు మూసివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 9— స్వర్ణ నియంత్రణ "ఆర్డినెన్స్" విధానానికి నేడు ఇక్కడి వెండి, బంగారం వర్తకులు షాపులను మూసివేశారు.

స్వర్ణ నియంత్రణ శాసనంవల్ల స్వర్ణ కారులు, ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా వాస్తవ పరిస్థితిని గుర్తించి శాసనాన్ని రద్దు చేయాలని పి. యువజ్ జ్యాయలయ్య, బురియన్ సూర్యంట్సు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సజ్జాకోటి సూర్యప్రకాశరావు చౌదరి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

"తెలంగాణా అభివృద్ధికి 50 కోట్లు అవసరం"

ప్రాంతీయ ప్లానింగ్‌బోర్డు ఛైర్మన్ శ్రీ జగన్నాథరావు హైదరాబాద్‌లో వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 9 — ఆరు సూత్రాల పథకంలో నిర్దేశించిన మేరకు రాష్ట్రంలోని అడుగు ప్రాంతాల పురోభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కేటాయించే మొత్తంలో తెలంగాణాకు కనీసం 50 కోట్ల రూపాయలు అయినా కావాలని తెలంగాణా ప్లానింగ్ బోర్డు ఛైర్మన్ శ్రీ సి. జగన్నాథరావు నేడిక్కడ ప్రకటించారు.

ఆయన నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ, ఆరుసూత్రాల పథకం రూపొందడానికి ముందు కేంద్రంతో చర్చలు జరినపుడు రాష్ట్రంలో బాగా వెనుకబడిన ప్రాంతమైన తెలంగాణాను అభివృద్ధిపర్చే నిమిత్తం వంద కోట్ల రూపాయలు కేటాయించడం జరుగుతుందన్న అభిప్రాయంతో మొత్తం రాష్ట్రానికి 200 కోట్లు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం సూచించినట్టు పేర్కొన్నారు.

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో వెనుకబడిన లక్షణాలు కలవని, తెలంగాణాలోనే కోస్తా జిల్లాలలో కొన్ని ప్రదేశాలు వెనుకబడివున్నవని, అయితే అర్హతల ప్రాతిపదికపై ప్రతి ప్రాంతానికి తగిన విధులు లభించాలని శ్రీ జగన్నాథరావు అన్నారు.

రాష్ట్ర ప్రజల వర్తమానికి, మెరుగుపడ్డ రేపటికి ఆరు సూత్రాల పథకాన్ని అమలుపర్చడం, దాదులను గరిష్ఠ స్థాయిమేరకు పరిమితి చట్టాన్ని సమర్థంగా అమలుపర్చడం ప్రధానమని ఆయన నొక్కివక్కాణించారు.

కార్యక్రమాలను సమర్థంగా అమలుపర్చడానికి తగు అధికారాలు ప్రాంతీయ ప్లానింగ్ బోర్డులకు ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరగలమని ఆయన తెలియజేశారు.

తెలంగాణా ప్రజలకు సాధ్యమైనంత ఎక్కువగా మేలుచేయడానికి, దాదులను తీర్చడానికే తాను ప్లానింగ్ బోర్డు ఛైర్మన్ పదవికి అంగీకరించానని శ్రీ జగన్నాథరావు ప్రకటించారు.

వనస్పతి పరిశ్రమలో తీవ్ర సంక్షోభం

వేరుసెనగ నూనెధర పెరుగుదలవల్ల దేశంలో సగం ఫ్యాక్టరీలు మూతపడిన పరిస్థితి

బొంబాయి, జనవరి 9— వేరుసెనగ నూనె ధర అనికీతంగా పెరగడంతో దేశంలో వున్న 74 వనస్పతి ఫ్యాక్టరీలలో దాదాపు సగం మూసివేయడంగాని, ఉత్పత్తిని బాగా తగ్గించివేయడంగాని జరిగినాయి.

వనస్పతి ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధి ఈ విషయాన్ని నేడిక్కడ విలేకరులకు తెలియజేశారు.

వనస్పతి ఉత్పత్తిలో ప్రధానమైన ముడి సరుకులలో వేరుసెనగ నూనె ఒకటని, ఈ నూనె ధర అనికీతంగా పెరిగిందని వనస్పతి ఉత్పత్తి చేయడం సమర్థవంతమైన నూనె ధర పెరిగిందని అయన వివరించారు.

వేరుసెనగనూనె ప్రస్తుతం టన్ను 8 వేల వందరూపాయలకు అమ్మబడుతూవుంటుంగా, ప్రభుత్వం వనస్పతి టన్ను 7.040 రూపాయలుగా నిర్ణయించిందని అయన అన్నారు.

"ఇజ్రాయెల్ ప్రతిపాదనలు ఇంకా పూర్తికాలేదు"

టెల్‌అవీవ్‌లో అధికార ప్రతినిధి వెల్లడి

టెల్‌అవీవ్, జనవరి 9— సూయెజ్ కాలువలో ఇజ్రాయెలీ ఈజిప్టు దళాలను విలులిని విధంగా వెనుకకు తరలించే కార్యక్రమంపై చర్చించి శాంతి సమావేశానికి సమర్పించే ప్రతిపాదనలను ఇంకా పూర్తిచేయలేదని ఇజ్రాయెలీ ప్రభుత్వం ప్రకటించింది.

వాషింగ్టన్‌లో దక్షిణ మంత్రి మోషే దయాన్ తర్చించిన సమస్యల తదుపరి చర్చలకు సంబంధించి ఇంకా ఎట్టి నిర్ణయాలు చేయలేదని విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు విన్నవించారు.

జనరల్ దయాన్ ఎనిమిదవ కిలోమీటర్‌తో తర్చల అనంతరం తమ మంత్రి వర్గం నిర్మాణాత్మక ప్రతిపాదనలను రూపొందించగలదని పేర్కొన్నారు.

ఈ ప్రకటన తరువాత సూయెజ్‌కాల్వ తూర్పు వైపున నేలలు. ఆయుధాలు తగ్గించడానికి ఈజిప్టు అంగీకరించిన పక్షంలో, కాల్వనుంచి 18 మైళ్ళు వెనుకకు తగ్గడానికి ఇజ్రాయెల్ సిద్ధంగావలదన్న షరతును పెట్టు ఎత్తకలు పెట్టడంచినవని.

ఈ వార్తలు పూర్తిగా "ఊహాజనిత మైన"వని, సేనల తొలగింపుకు సంబంధించి అన్ని అంశాలు ఇంకా మంత్రివర్గ పరిశీలనలో వున్నాయని పరిశీలకులు కొంత ప్రతినిధి చెప్పారు.

విజయవాడలో వెండి బంగారంకొట్లు మూసివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 9— స్వర్ణ నియంత్రణపై "ఆర్డినెన్స్" విధానానికి నేడు ఇక్కడి వెండి, బంగారం వర్తకులు షాపులను మూసివేశారు.

స్వర్ణ నియంత్రణ శాసనంవల్ల స్వర్ణకారులు, ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా వాస్తవ పరిస్థితిని గుర్తించి శాసనాన్ని రద్దు చేయాలని పి. యువజ్ జ్యాయలయ్య, బురియన్ సూర్యంట్సు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సజ్జాకోటి సూర్యప్రకాశరావు చౌదరి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తనాకా వ్యతిరేక ప్రదర్శనలు

బాంకాక్‌లో విద్యార్థుల ఆధ్వర్యాన

బాంకాక్, జనవరి 9— జపాన్ ప్రధాని తనాకా రెండు రోజుల అధికార పర్యటనపై థాయిలాండ్ వచ్చిన సందర్భంగా, ఆయన నేడు గ్రాండ్ పాలస్‌లో బుద్ధునికి శ్రద్ధాంజలి ఘటించే నిమిత్తం తమ హోటల్‌నుంచి బయలుదేరి కారుఎక్కగానే, విద్యార్థిప్రదర్శనలు ఆయన కారుపైన, అద్దాలపైనేగాక లోకొడుతూ, "జపాన్‌వాడు చేసుదిరిగివెళ్ళిపోవాలి" అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు.

రెండు చేతులు గుంపు అక్కడ పోగయ్యారు.

విద్యార్థులు, తనాకా వుండే హోటల్‌కు గల ప్రవేశ మార్గాల ముందు ఒకసారు ఆత్మం చెట్టారు.

ఎను విద్యార్థి సంఘాలు థాయిలాండ్‌లోని జపాన్ రాయబారికి కోర్కెల పత్రాలను సమర్పించినతర్వాత ఆ బస్సును తొలగించారు.

అంతకుముందు తనాకా విమానాశ్రయంలో హర్షధ్వానాలు, పూలమాలలతో స్వాగతం లభించినప్పటికీ, హోటల్‌వద్ద లౌడ్‌స్పీకర్లలో జపాన్ వ్యతిరేక నినాదాలు మూడువేలమంది ప్రదర్శనలను అయన ఎదుర్కొనవలసి వచ్చింది.

మధ్యప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల నిరసన

భోపాల్, జనవరి 9— మధ్యప్రదేశ్ ప్రభుత్వోద్యోగులు తమ డిమాండ్ల సాధనకు ఈ నెల 14 నుంచి సమ్మె చేయనున్నారు.

ఈ సమ్మెలో పాల్గొనే ఉద్యోగులు ఆ రోజు ఉదయం 11 గంటలకు ఆఫీసులకు వచ్చి, సంతకాలు చేసి, తిరిగి వెళ్ళిపోతారు. ఆ తరువాత ఆఫీసులు పనిచేయవు.

ఉద్యోగులు తమ డిమాండ్ల సాధనకు ఈ నెల 21 నుంచి నిరాహారదీక్ష చేపడతారు.

"ఇజ్రాయెల్ ప్రతిపాదనలు ఇంకా పూర్తికాలేదు"

టెల్‌అవీవ్‌లో అధికార ప్రతినిధి వెల్లడి

టెల్‌అవీవ్, జనవరి 9— సూయెజ్ కాలువలో ఇజ్రాయెలీ ఈజిప్టు దళాలను విలులిని విధంగా వెనుకకు తరలించే కార్యక్రమంపై చర్చించి శాంతి సమావేశానికి సమర్పించే ప్రతిపాదనలను ఇంకా పూర్తిచేయలేదని ఇజ్రాయెలీ ప్రభుత్వం ప్రకటించింది.

వాషింగ్టన్‌లో దక్షిణ మంత్రి మోషే దయాన్ తర్చించిన సమస్యల తదుపరి చర్చలకు సంబంధించి ఇంకా ఎట్టి నిర్ణయాలు చేయలేదని విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు విన్నవించారు.

జనరల్ దయాన్ ఎనిమిదవ కిలోమీటర్‌తో తర్చల అనంతరం తమ మంత్రి వర్గం నిర్మాణాత్మక ప్రతిపాదనలను రూపొందించగలదని పేర్కొన్నారు.

ఈ ప్రకటన తరువాత సూయెజ్‌కాల్వ తూర్పు వైపున నేలలు.

1974 జనవరి 10 గురువారం	1974 జనవరి 11 శుక్రవారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర పుష్య బు॥ విదియ: మ॥ 2-11 పుష్యమి: ఉ॥ 8-26 వర్జ్యం: రా॥ 8-26 మంచి 9-56 వరకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర పుష్య బు॥ తదియ: సా॥ 12-02 ఆశ్లేష: ఉ॥ 8-55 వర్జ్యం: రా॥ 6-13 మంచి 3-48 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

చిన్న ప్రాజెక్టులు

(రాయలసీమపరి, తెలంగాణాలోని పెక్కు జిల్లాలవలె కోస్తా ప్రాంతంలో బాగా వెనుకబడినట్టివి శ్రీకాకుళం, విశాఖ జిల్లాలు.) అవి తరచుగా దుర్భిక్షానికి లోనయ్యే జిల్లాలు. వ్యవసాయానికి వర్షంమీదనే హెచ్చుగా ఆధారపడిన జిల్లాలు. ఇందుకు కారణం అక్కడ సరైన నీటి పారుదల వనరులు లేకపోవడమే.

ఆ రెండు జిల్లాలలో ఏవేవో చిన్న చిన్న నదులు, వాగులు, పంకలు లేవనికాదు, ఎన్నో వున్నాయి. ఇటీవల ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఆ జిల్లాలలో పర్యటించిన సందర్భంలో, ఆయన వెళ్ళిన దాదాపు ప్రతిచోట స్థానికులు ఎన్నో చిన్న, పెద్ద ప్రాజెక్టుల ఆవశ్యకతను గురించి ప్రస్తావించారు.

వంశధార ప్రాజెక్టు సరే. దాన్నిగురించి చాలాకాలంగా వింటున్నాము. ఇంకా, తాండవ రిజర్వాయరు, పంపా రిజర్వాయరు, స్వర్ణముఖిపై ప్రాజెక్టు, మద్దువలస ప్రాజెక్టు, విశాఖ జిల్లాలో శారదా నదిపై ప్రాజెక్టు, చంపావతి రిజర్వాయరు—ఇంకా ఎన్నెన్నో చిన్న, పెద్ద నీటి వనరులగురించి ముఖ్యమంత్రి పర్యటనలో ప్రస్తావనకు వచ్చాయి.) ఆ ప్రాంతంలో నీటి దాహం ఎంతగా వున్నదో స్థానికుల విజ్ఞప్తి పత్రాలనుబట్టి తెలుసుకోవచ్చు.

(దురదృష్టవశాత్తు అన్నింటికి అవరోధంగావున్న ధనాభావమే వీటికికూడా అడ్డు విలుస్తున్నది.) భారీ, మధ్యతరహా, చిన్నతరహా ప్రాజెక్టులన్నింటిని ధనలోపమే బాధిస్తున్నది. ఇందువల్ల అటు నాగార్జునసాగర్, పోచంపాడు, శ్రీశైలంవంటి పెద్దవాటినుంచి చిన్న చిన్న వాటివరకు తలపెట్టిన ప్రాజెక్టులెన్నో వివిధ నిర్మాణ దశలలో ఆగిపోవడమో, మంద కొడిగా సాగడమో జరుగుతున్నది.

ఉదాహరణకు, వంశధార ప్రాజెక్టును గురించి శ్రీకాకుళం జిల్లా ప్రజలు దశాబ్దాలుగా కలలుకంటున్నారు. ఎన్నిసార్లు దాని విషయమై సర్వేలు జరిగినవో, నిర్మాణ ప్రయత్నాలు జరిగినవో లెక్కలేదు. అయినా, ఎప్పటికప్పుడు అది వాయిదాపడుతూపోయింది. ఇటీవల నిర్మాణం ప్రారంభమైనా, నిధులు కొరవడి చురుకుగా పని కొనసాగక, ఎప్పుడు పూర్తి కాగలదో తెలియనిస్థితిలో వున్నది. ఇట్టివే మరికొన్ని మధ్యతరహా, చిన్నతరహా ప్రాజెక్టులు కూడా అతీగతీ లేని స్థితిలో వున్నాయి.

(నిజానికి భారీ ప్రాజెక్టులకంటె ముందుగా శ్రద్ధ చూపవలసినవి ఇట్టి ప్రాజెక్టులే. భారీ ప్రాజెక్టులకు భారీ ఎత్తున నిధులు కావాలి, వాటి నిర్మాణం పూర్తి కావడానికి చాలా ఏళ్ళు పడుతుంది. వాటి ఫలితాలు ప్రజలకు అందుబాటులోనికి రావడానికి మరి కొన్నేళ్లు పడుతుంది. కాని, చిన్న, మధ్యతరహా ప్రాజెక్టులను ఎక్కడి కక్కడ తక్కువ వ్యయంతో నిర్మించవచ్చు. తక్కువ వ్యవధిలో పూర్తిచేయవచ్చు. వాటి నుంచి ఫలితాలు కూడా త్వరగా ప్రజలకు దక్కుతాయి. అయినా, మన రాష్ట్రంలో వీటిని చాలాకాలంగా అశ్రద్ధ చేయడం జరిగింది.)

(ఇకనైనా రాష్ట్రప్రభుత్వం మధ్యతరహా, చిన్నతరహా ప్రాజెక్టులపై శ్రద్ధ వహించడం అవసరం.) ముఖ్యమంత్రి తమ పర్యటన సందర్భంలో విశాఖ, శ్రీకాకుళం జిల్లాల ప్రజలకు వీటిని గురించి వాగ్దానాలు చేశారు. ఇవి వాగ్దానాలుగా మిగిలిపోవని ఆశిస్తున్నాము. ఆ రెండు జిల్లాలలోనే కాక, రాష్ట్రంలో తరచుగా దుర్భిక్షానికి లోనౌతున్న ప్రాంతాలన్నింటిలో చిన్న, మధ్యతరహా ప్రాజెక్టులవల్ల రాష్ట్రప్రభుత్వం శ్రద్ధాసక్తులు చూపాలి. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి పరిశ్రమల స్థాపన ఎంత అవసరమో, ఇట్టి ప్రాజెక్టుల నిర్మాణం అంతగా అవసరం. అయిదవ ప్రణాళికా కాలంలో మన జల సంపదను పూర్తిగా వినియోగంలోనికి తీసుకురావడానికి తీవ్ర కృషి జరగాలి.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సహాయం

14వ తేదీన ముఖ్యమంత్రి ఢిల్లీలో జరిపే చర్చలలో నిర్ణయం కాగల అవకాశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 8— ఈ నెల 14వ తేదీన ఢిల్లీలో జరుగబోయే మంత్రుల స్థాయి సమావేశానికి రాష్ట్ర ఆర్థిక శాఖ, ప్రణాళికా శాఖ అధికారులు, ఆర్థిక మంత్రి శ్రీ రామలింగారెడ్డితో కూడిన రెండు బృందాలు హాజరవుతాయి. ఈ బృందాలకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నాయకత్వం వహిస్తారు.

1974-75 సంవత్సరం వార్షిక ప్రణాళికలపై ఢిల్లీలో మంత్రులస్థాయి చర్చలు జరుగుతాయి. రాష్ట్రం నుంచి అధికారబృందం 12వ తేదీన బయలుదేరుతుంది.

రాష్ట్ర అయిదవ ప్రణాళిక పెట్టుబడిని జరాచేసే విషయమై కూడా ప్రణాళికా సంఘంతో చర్చలు జరుపుతారు.

రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం సహాయం చేయగలదని అమలు సూత్రాల పథకంలో హామీ ఇవ్వబడింది. ఆ హామీ మేరకు కేంద్రం ఎంత సహాయం చేయగలదో ముఖ్యమంత్రి ఈ పర్యటనలో నే తెల్సుకొనగలరట.

బహుశా జనవరి 12 వ తేదీన రాష్ట్రంలోని మూడు ప్రాంతాల అభివృద్ధి బోర్డుల ఛైర్మన్లు కూడా ఢిల్లీ వెడతారు.

మూడు ప్రాంతాల అభివృద్ధి మండలులకు వెనుకబడిన ప్రదేశాల అభివృద్ధికి కేంద్రం వంద కోట్ల రూపాయలు ఇదివరకే మంజూరు చేసినట్టుకూడా తెలుస్తున్నది.

ప్రాధాన్యతలు, అర్హతల ప్రాతిపదికపై ఈ మొత్తాన్ని పంచడం జరుగుతుందని. తమ తమ ప్రాంతాల అభివృద్ధికి అనిష్టమైన ప్రతిపాదనలుచేసి రాష్ట్ర అభివృద్ధి బోర్డుకు సమర్పించవలసి వుంటుందని అనుకొంటున్నారు.

ఫిబ్రవరినుంచి పెట్రోలుధర తగ్గుదల

ఇరాన్ ఆర్థికమంత్రి వివరణ

జినీవా, జనవరి 8— పర్షియన్ గల్ఫ్ దేశాలు సరఫరా చేసే పెట్రోలు ధర ఫిబ్రవరి ఒకటవ తేదీ నుంచి ఆరు శాతం తగ్గిపోగలదని ఇరాన్ ఆర్థికమంత్రి జమషిద్ అమూజెగర్ నే డిక్కడి విలేకరుల సమావేశంలో తెలియజేశారు

ఇటీవల కొలంబో వారాలుగా ప్రపంచ ద్రవ్య విపణిలో డాలర్ విలువ పుంజుకొనిన పలితంగా ధర తగ్గవచ్చునని వివరించారు.

"హైదరాబాద్‌లో ఆంధ్ర విద్యార్థులకు అడ్మిషన్లు ఇస్తారా?"

ముఖ్యమంత్రికి ఆంధ్రసేన సలహాదారు ప్రశ్న

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 9— ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నిన్న విశాఖపట్టణంలో జరిగిన సభలో ప్రసంగిస్తూ, ఆరు సూత్రాల పథకం క్రింద ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల మధ్య ఎటువంటి వ్యత్యాసాలు వుండవని ప్రకటించగా, ఆంధ్రసేన సలహాదారు శ్రీ ఎస్. నిన్నయ్య విమర్శిస్తూ ఒక ప్రకటన చేశారు.

ఆంధ్ర, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల పట్టభద్రులకు ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంతంలోవున్న రాజధాని నగరంలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులకు అడ్మిషన్లు లభిస్తాయేమో స్పష్టం చేయవలసిందిగా ముఖ్యమంత్రిని ఆయన ప్రశ్నించారు.

ఆయన ఒక పత్రికా ప్రకటన చేస్తూ, హైదరాబాదు యూనివర్సిటీ కార్యాలయంలో, హైదరాబాదు జిల్లా కలెక్టరేట్‌లోను ఆంధ్రులకు ఉద్యోగాలు లభించగలవని దాహాయంగా ప్రకటించవలసిందని కూడా ముఖ్యమంత్రిని కోరారు.

ఆరు సూత్రాల పథకంలో "స్థానికుడు" అన్న పేరుతో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల మధ్యనేగాక ఆంధ్రులకు మధ్య కూడా శాశ్వతమైన వివక్షను సృష్టించడం జరిగిందని ఆంధ్రసేన సలహాదారు విమర్శించారు.

ఇరాన్ ఆర్థికమంత్రి వివరణ

అయిదవ ప్రణాళికలో గోదావరి బరాజ్ నిర్మాణం

తూర్పుగోదావరి జిల్లాపరిషత్ సభలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వివరణ

కాకినాడ, జనవరి 8— పంచాయతీరాజ్ సంస్థలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయన్న కారణంగా వాటిని రద్దు చేయవలసిన అత్యంత విచారకరమైన ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు ఇక్కడ అన్నారు.

ఇక్కడ జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రసంగిస్తూ మనకు కొన్ని స్థానిక సంస్థలు వుండడం అవసరమని, పంచాయతీరాజ్ సంస్థలకు ప్రత్యేకమైన న్యాయస్థానాలు, వ్యవస్థ అందుబాటులో లేవని అన్నారు.

పంచాయతీరాజ్ వ్యవస్థ లోపభూయిష్ఠమైనదిగా తయారుకావడానికి అధికారులు, అధికారులు బాధ్యులని ముఖ్యమంత్రి పేర్కొంటూ దాని లోపాలను సవరించవచ్చునని అన్నారు.

బదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో గోదావరి బారాజ్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావడానికి వలసిన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.

కడిచిన ప్రణాళికం కాలంలో చేపట్టిన అన్ని పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి అయ్యేవరకు కొత్తగా ఏ పెద్ద ప్రాజెక్టులు అమలు పర్చడం జరగదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు స్పష్టం చేశారు.

న్యాయవాదుల సమావేశం

తమవారి ఆయన కాకినాడ న్యాయవాదుల సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల ఆర్థిక గొంతెమ్మల్ని ఉపసమదింపచేయ చేయడానికి ఉద్దేశించబడిన సమ్యాత్ర పథకం అమలుకు తోడ్పడవలసిందని ఆయన విజ్ఞప్తిచేశారు.

సమ్యాత్ర పథకం గురించి న్యాయవాదులు వెల్లడించిన సందేహాలకు ముఖ్యమంత్రి జవాబు చెబుతూ, ఈ పథకం అమలుపరచడంతోనే రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావని. అయితే అని పరిష్కారం కావడానికి రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడం అవసరం అని అన్నారు.

అవినీతి అక్రమ పక్షపాతం మొదలైన ఆరోపణం గురించి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రస్తావించి, తనలోపాటు తన మంత్రివర్గ సభ్యులు కూడా అలాంటి ఆరోపణలకు అతీతంగా వుండడానికి అన్ని విధాల ప్రయత్నించడం జరుగుతుందని చెప్పారు.

అనకాపల్లి కాలేజీలో పి. జి. కోర్సు ప్రారంభం

అనకాపల్లిలోని ఎ. ఎం. ఎ. ఎల్. కాలేజీలో ఎం. కాం. పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సుకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేటి ఉదయం ప్రారంభిస్తూ ప్రమాణాలు లేని విద్య, క్రమశిక్షణ లేని విద్యార్థులవల్ల దేశానికి ప్రయోజనం ఉండదు అని అన్నారు.

విద్యార్థి సంఘం తనకు సమర్పించిన సన్మాన పత్రానికి ఆయన సమాధానం చెబుతూ, విశ్వవిద్యాలయం పాలక సంస్థలో విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్పించే విషయంలో తనకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. అందుకు అవసరమైతే యూనివర్సిటీ చట్టాన్ని సవరించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

విద్యార్థులు కడు దాక్షిణ్యతంగా వ్యవహరించాలని నినాదాలు చేయడం కాని, ఉద్యమాలలో పాల్గొనడం కాని చేయరాదని విద్యా వ్యాపారంగావల్ల దృష్టిని కేంద్రీకరించాలని వారికి ఆయన హితవు చెప్పారు. సమ్యాత్ర పథకం అమలుకు తోడ్పడవలసిందని విద్యార్థులకు విజ్ఞప్తిచేశారు.

సభలో ఆంధ్ర యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య మాట్లాడుతూ, ఉన్నత విద్యా ప్రమాణాలు పరిరక్షించవలసిందని విద్యార్థులను కోరారు.

సభకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ సంస్థల శాఖ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు అధ్యక్షత వహించారు.

సభలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు వివిధ సంస్థల తరఫున ఘన స్వాగత సత్కారాలు సమర్పించారు. కాలేజి ప్రిన్సిపాల్‌కూడా ఆయనకు స్వాగత పత్రం సమర్పించారు.

కాలేజి వైస్‌ప్రిన్సిపాల్ శ్రీ ఎం. సుబ్బరాయుడు వందనసమర్పణ చేశారు.

పత్తి, బంగాళాదుంప పైర్లపై తెగుళ్ళ నిర్మూలనకు కొత్తమందు "టెమిక్ 10 జి"

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

పామర్రు, జనవరి 9— పత్తి, బంగాళాదుంప పంటలపై పీడల నిర్మూలనకు యూనియన్ కార్బైడ్ కంపెనీవారు గుళికల రూపంలో తయారుచేసిన కొత్త కార్బమేట్ క్రిమిసంహారక పదార్థం "టెమిక్ 10 జి"ని నేటి ఉదయం పామర్రువద్ద శ్రీటి. కోటిరెడ్డి ప్రత్తి చేమలో, దేశంలో మొట్టమొదటిసారిగా విడుదల చేశారు.

"టెమిక్ 10జి" రిత్పాలను యూనియన్ కార్బైడ్ సౌత్ ఏషియా ప్రైవేట్ లిమిటెడ్ బెంగుళూరు ప్రాంతి మేనేజరు శ్రీ జి. ఆర్. వాసుదేవన్ కృష్ణా, గుంటూరు జిల్లాల సంపిటీదారు శ్రీరామా స్ప్రేయర్స్‌కు చెందిన శ్రీ దుర్గా నాగేశ్వరరావుకు అందజేశారు

సభకు కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీకె. ఆర్. వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. యూనియన్ కార్బైడ్ సేల్స్ మేనేజర్ శ్రీ సి ఎం పురోహిత్ వేదికపై ఆసీనులయ్యారు.

యూనియన్ కార్బైడ్ ప్రొడక్ట్స్ డెవలప్‌మెంటు మేనేజర్ డాక్టర్ కె ఎన్. శ్రీవాత్సవ కొత్తమందు విశిష్టతనువివరిస్తూ, విత్తనాలు చల్లేముందు లేక విత్తనాలతో, పాటు చల్లే ఈ మందును మొక్క మీద మిలో మంచి పిల్చుకుని మొక్క ఏపుగా, కళకళలాడుతూ పెరిగేందుకు ఏడుగా ఎడెనిమిది వారాల వరకు పీడల నుంచి రక్షిస్తుందని. ఇది మొక్కలోపలినుంచి పని చేస్తుందని చెప్పారు.

ఈమందును చేతితోముట్టకుండా పనిలేదని. వర్షంవల్ల కొట్టుకుపోయే ప్రమాదం లేదని వివరించారు. అటుతరువాత "సెవిన్" వాడవచ్చునని. ఇందువల్ల ప్రత్తికి పూర్తిరక్షణ లభిస్తుందని ఆయన చెప్పారు.

తమ కంపెనీ భోపాల్‌లో పరిశోధన కార్యక్రమాలు చేపట్టిందని. టెమిక్ దీనిదు పనిరుచు. నైపుణ్యాలతో తయారయిందని. సెవిన్ కూడా త్వరలోనే దేశంలోనే ఉత్పత్తి చేయబడుతుందని చెప్పారు.

దేశంలో 3000 కోట్ల విలువల పంట పీడవల్ల నాశనమవుతున్నదని. సస్యరక్షణకు పెస్టిసైడ్స్ అవసరం ఎంతయినా వున్నదని. 5000 టన్నులు కార్బమేట్ పెస్టిసైడ్స్ సాలవారి తాము త్వరలో ఉత్పత్తి చేయబడుతున్నదని శ్రీ శ్రీవాత్సవ వెల్లడించారు. తమ కంపెనీ ఏ మందు అయినా విడుదల చేయబోయేముందు జిల్లాలో ఆరేళ్ళపాటు పరీక్షలు నిర్వహించి. తర్వాతనే మార్కెట్‌లో విడుదల చేస్తుందని చెప్పారు. ప్రమాణాలు కాపాడడానికి కృషి చేస్తామన్నారు.

శ్రీ జి.ఆర్. వాసుదేవన్ ప్రసంగిస్తూ, వ్యాపార దృష్టితో కాక తమ కంపెనీ రైతులకు వ్యవసాయ వృద్ధులలో తగిన విజ్ఞానం కలిగించడానికి కృషిచేస్తున్న దన్నారు

సభలో వెలిబుచ్చిన సందేహాలకు ఆయన జవాబు చెబుతూ, తాము కృష్ణాజిల్లాకు క్రిమిసంహారక మందులు సార్వజనీనంత ఎక్కువగా సరఫరా చేస్తామని హామీ యిచ్చారు

పామర్రు ప్రత్తి మార్కెటింగ్ సొసైటీ పరిపాలనాధికారి శ్రీ జేయిన్‌ల్లాబుద్దీన్ మందులు బాగా ప్రచారం పొందాక మార్కెట్‌లో దొరకకుండా పోతున్నాయనీ. అలాకాక యూనియన్ కార్బైడ్‌వారు రైతులకు వివరిస్తూ సరఫరా చేయాలని కోరారు పామర్రు ప్రత్తి మార్కెటింగ్ సొసైటీ ద్వారా విత్తనాలు చీడల మందులు. ఎరువులు సరఫరా చేయాలని ఆయన కోరారు.

శ్రీ కోటిరెడ్డి ప్రసంగిస్తూ, కల్తీ జరగకుండా, తగినంతగా మందులు సరఫరా చేయాలని కోరారు సొసైటీ ద్వారా విత్తనాలు. ఎరువులు సరఫరా ఋణపత్రపాలు కల్పించాలని. రిజర్వ్ బ్యాంకు అంశాలు సరవతి సంపాదించడానికి అడ్డుగా వున్నాయని చెప్పారు.

ప్రత్తి నిపుణుడు శ్రీ జి. ఆర్. పద్మనాభం నీటిసాగుకింద అమెరికా పత్తిరకాల సాగు ఎలా ఎక్కువయింది వివరించారు.

జిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ ప్రసంగిస్తూ యూనియన్ కార్బైడ్ ఉత్పత్తి అయిన సెవిన్ బాగా ప్రచారం పొందిందని. అలాగే టెమిక్ 10 జి కూడా బాగా పనిచేస్తే రైతులు ఆదరించగలరని అన్నారు.

జిల్లాలో ప్రత్తి రైతులకు వెయ్యిటన్నుల ఎరువులు యిచ్చామని. ఇకముందుకూడా ఎరువులు పత్తికి వీలయినంతగా యివ్వగలమన్నారు.

మార్చి 31 వరకు పీడు సరఫరా జరుగుతుందని. ఆ తరువాత కూడా వారం పదిరోజుల వరకు పీడు సరఫరాకు అభ్యంతరం వుండదని ఆయన హామీ యిచ్చారు.

పామర్రు పరిసర ప్రాంతాల రైతులు, కంపెనీ డిస్ట్రిబ్యూటరు పలువురు తదార్థ్యక్రమానికి హాజరయ్యారు.

చివరకు శ్రీ నవనీత కృష్ణ అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ షహబుద్దీన్ వందనసమర్పణ చేశారు.

అనంతరం శ్రీ కోటిరెడ్డి ప్రత్తి పొలంలో యూనియన్ కార్బైడ్ కంపెనీ తరఫున శ్రీ జి. ఆర్. కె. మూర్తి మందు వాడివలసిన పద్ధతిని, తీసుకోవలసిన జాగ్రత్తలను క్రియాత్మకంగా వివరించారు.

అంతకుముందు హోటల్ మనోరమలో ఈ ఉదయం జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో యూనియన్ కార్బైడ్‌వారు క్రిమిసంహారక మందులు తయారీలో, ప్రత్యేకించి "సెవిన్", "టెమిక్ 10జి" మందుల తయారీలో ప్రత్యేకతలను, ఆ మందుల విశిష్టతను కంపెనీ అధికారులు వివరించారు.

సమావేశంలో శ్రీయుతులు సి. ఎం. పురోహిత్, డాక్టర్ కె ఎన్. శ్రీవాత్సవ, జి. ఆర్. వాసుదేవన్ తదితర అధికారులు పాల్గొన్నారు. మధ్యాహ్నం డిస్ట్రిబ్యూటర్లు, కంపెనీ అధికారుల సమావేశం కూడా జరిగింది.

తుని, అన్నవరంలో ముఖ్యమంత్రికి స్వాగతం

పెద్దాపురం, జనవరి 9— తూర్పుగోదావరి జిల్లా పర్యటన సందర్భంగా విన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, దేవాదాయ శాఖ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు ఆంధ్రప్రదేశ్ అడ్వాక్ కాంగ్రెసు సంఘం అధ్యక్షులు శ్రీ వీరమాతనేని వెంకటనారాయణ తుని పట్టణానికి రాగానే జిల్లా కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ అధ్యక్షులు శ్రీ రేమళ్ళ తిరుపతిరావు, మాజీ శాసనసభ్యులు శ్రీ ఎస్. ఆర్. వి. వి. కృష్ణంరాజు, తుని ఎం.ఎల్.ఎ శ్రీమతి ఎన్. విజయలక్ష్మి, అన్నవరం పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ డి. వి. జగన్నాథరాజు, జిల్లా కలెక్టరు శ్రీ సి.ఎస్. రంగాచారి, పెద్దాపురం డిప్యూటీ కలెక్టరు శ్రీ బళ్ళ వీరాస్వామినాయుడు, కాకినాడ లోకసభ సభ్యులు శ్రీ ఎ ఎస్. పంజీబాషా, ఆంధ్రప్రదేశ్ పురావాలక సంరక్షణ సమితి మాజీ అధ్యక్షులు శ్రీ ముప్పన రామారావు, జిల్లాలోని అనేకమంది శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులు, పంచాయతి సమితుల అధ్యక్షులు, కాంగ్రెసుకార్యకర్తలు వేలాదిగా వారికి పెద్ద ఎత్తున స్వాగతమిచ్చారు. అనేక సంస్థలవారు పూలమాలలు వేసి సన్మానం, వినతి పత్రాలను సమర్పించారు

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి శాసనసభ్యులు శ్రీ సిద్ధారెడ్డి, పి. కనకలాదెవి, శ్రీ సత్యనారాణరెడ్డి, శ్రీ రామకృష్ణ చౌదరి, ఎం. పి. శ్రీరామ సంజీవరావు ఏళ్ళ జిల్లా కలెక్టరు శ్రీ జయలక్ష్మి రెడ్డి కూడా హాజరయ్యారు.

తుని తాలూకాను దుర్భిక్ష ప్రాంతంగా ప్రకటించవలసిందిగా శ్రీమతి విజయలక్ష్మి కామ సమర్పించిన వినతి పత్రంలో ముఖ్యమంత్రిని కోరారు రెమిషన్ మంజూరు చేసి, విత్తనాలు సరఫరా చేయాలని. ఆహారధాన్యాలు కొనుగోలు చేసుకునేందుకు వాయిదాలు కూడా అభ్యర్థించారు.

గ్రామ స్థాయిలో చౌక దుకాణాలు నెలకొల్పి, దుర్భిక్ష నివారణ కార్యక్రమాలు చేపట్టవలసిందిగా ఆమె కోరారు. తుని మునిసిపాలిటీకి మంచినీటి సరఫరా చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రత్యేకతలు అన్నవరం వచ్చినప్పుడు శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామి దేవస్థానం ధర్మకర్తల సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. ఆర్. వి. వి. కృష్ణంరాజు, ప్రముఖ్యులు సభ్యులు, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ పసుపాల వెంకటరంగం, కంబలచరం సమితి అధ్యక్షులు శ్రీ పర్వత వెంకట నరసింహారావు ఆంధ్రప్రదేశ్ శాసనసమితి అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి స్వాగతమిచ్చారు.

అన్నవరం సమితి అధ్యక్షులు శ్రీ జగన్నాథరాజు, ఎమ్మెల్యేలు కూడా ముఖ్యమంత్రికి వినతి పత్రాలు సమర్పించారు

తర్వాత శ్రీ వెంగళరావు అన్నవరం వెళ్ళినపుడు ఆయనకు అన్నవరం దేవాలయం ట్రస్టు బోర్డు ఛైర్మన్ శ్రీ రాజా బుల్లిబాబు స్వాగతం చెప్పారు

రాష్ట్రంలో పంచాయతీ సంస్థల సమస్యల పరిశీలన

వచ్చే నెలలో అధికారుల, అనధికారుల సమావేశం

హైదరాబాద్, జనవరి 8— పంచాయతీ సంస్థల సమస్యల పరిశీలనకు వచ్చే నెలలో జిల్లా కలెక్టర్లు, శాసనసభ్యులు, జిల్లా పరిషత్ అధ్యక్షులు, సమితి అధ్యక్షుల సమావేశం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు ప్రకటించారు.

నిన్న శ్రీకాకుళంలో జిల్లాపరిషత్ సమావేశంలో ప్రసంగిస్తూ ఈ విషయం తెలిపారు.

848 మంది పాక్ యుద్ధ ఖైదీల బదిలీ

జలంధర్, జనవరి 9— ఇండియా నేడు 848 మంది పాకిస్తాన్ యుద్ధఖైదీలనువాఘా గస్తీ కేంద్రంమీదుగా స్వదేశం తరలించినట్టు అధికారిత్వ ఇక్కడకు వర్తమానం చేరింది

పరిశ్రమలలో అనాథస్త్రీలకు ఉద్యోగాలు

మహిళా సంక్షేమశాఖ మంత్రిణి శ్రీమతి లక్ష్మీదేవి వివరణ

హైదరాబాద్, జనవరి 9— పెక్కుమంది మహిళలకు ముఖ్యంగా అనాథ స్త్రీలకు ప్రైవేటు, పబ్లిక్‌రంగాలకు చెందిన పరిశ్రమలలో ఉద్యోగ సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని రాష్ట్ర మహిళా, శిశుసంక్షేమం శాఖల మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి విన్న ఇక్కడి పత్రికావిలేకరులకు తెలియజేశారు.

మంత్రిణి శ్రీమతి లక్ష్మీదేవి నల్లగొండ, గుంటూరు, కృష్ణా జిల్లాలలో నాలుగురోజుల పర్యటనకై విన్న ఇక్కడి నుంచి బయలుదేరారు. ఆమె ఈ పర్యటనలో పారిశ్రామికులను, పబ్లిక్‌రంగంలోని పరిశ్రమల ప్రధానాధికారులను కలుసుకొని అనాథస్త్రీలకు పారిశ్రామిక సంస్థలలో ఉపాధి కల్పించ వలసిందని వారిని కోరగలరని భావించబడుతున్నది. మంత్రిణి శ్రీమతి లక్ష్మీదేవి హైదరాబాదు తిరిగివచ్చిన తరువాత నగరంలోని అనాథ స్త్రీలకు ఇక్కడి పరిశ్రమలలోని ఉద్యోగాలలో కొంతశాతం కేటాయింపు జరిగేటట్టు చూస్తారని తెలుస్తున్నది.

రాష్ట్ర బడ్జెట్‌లో మహిళా సంక్షేమ శాఖకు 8 కోట్లు కేటాయించడం జరుగుతుందని మంత్రి చెప్పారు.

రాష్ట్రంలోని అనాథ శరణాలయాల సంఖ్యను, మహిళలు నిర్వహించే క్యాంటీన్ల సంఖ్యను పెంచే విషయం గురించి పరిశీలిస్తున్నట్లు ఆమె తెలియచేశారు

జిల్లా ముఖ్యపట్టణాలలో కూడా ఈ మాదిరి క్యాంటీన్లు ఏర్పాటుచేసే ప్రతిపాదన కూడా పరిశీలనలోవున్నట్టు మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి తెలిపారు

గ్రామ సేవికల ఉద్యోగాలను వాణిజ్య సంక్షేమశాఖ ఆధీనంలోకి తీసుకురావలెననే ఉద్దేశంవున్నట్లు ఆమె పేర్కొన్నారు.

భోపాల్-అహ్మదాబాద్ ఎక్స్‌ప్రెస్‌పై రాళ్ళ వర్షం: పెక్కుమందికి గాయాలు

ఉజ్జయిని సమీపం స్టేషన్‌లో

ఉజ్జయిని, జనవరి 9 — ఇక్కడికి 72 కిలోమీటర్ల దూరానవున్న కాశీసింధ్ రైల్వేస్టేషన్‌లో విన్న ఉద్రిక్తులైన 800 మంది ప్రజలు భోపాల్-అహ్మదాబాద్ ఎక్స్‌ప్రెస్‌పై రాళ్ళుదువ్విన ఫలితంగా విద్యార్థులతో సహా పెక్కుమంది ప్రయాణీకులు గాయపడ్డారు. ఈ సంఘటనలో ఆ ఎక్స్‌ప్రెస్ క్రెయిన్‌కు చెందిన పెక్కుబోగీల గాజు తలుపులు దెబ్బతిన్నాయి.

జోద్పూర్ వెడుతున్న కొందరు విద్యార్థులు ఒక టీస్టాల్‌లో పదుకులు కొనుక్కొనివాటికి డబ్బు చెల్లించడానికి నిరాకరించిన ఫలితంగా ఈ గొడవ జరిగినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

విద్యార్థుల తర్కము ఆక్షేపణ తెలిపిన టీ స్టాల్ యజమానికి స్థానిక ప్రజాబలమున్నట్లు వత్తాసు రావడంతో రైలు రెండు గంటలపేపు నిలిచిపోయింది.

పోలీసులు తోక్కం కలుగచేసుకొన్న మీదట విద్యార్థులు ఇవ్వవలసిన డబ్బు టీ స్టాల్ యజమానికి చెల్లించి అతనికి క్షమాపణ చెప్పుకోవడంతో పరిస్థితి మెరుగు పడింది

కొందరు సాయుధులైన గ్రామస్తులు ప్రక్క స్టేషన్‌లో ఆ ఎక్స్‌ప్రెస్ రైలును నిలిపివేశారు అయితే పోలీసులు అక్కడికి వెళ్ళి రైలు ముందుకు పోవడానికి వీలు కల్పించారు.

ఈ సందర్భంగా వారు ఎవరిని అరెస్టు చేయలేదు.

దినవాక్యం

'నీటి తీరువ పెనాల్టీలను విధించడం ఏమి సబబు?'

కృష్ణా జిల్లాలో లోగడ కొట్టి కొత్త కాలువలను త్రవ్వినపుడు కొత్తగా కాలువలుంచితీసిన పిల్లకాల్వలను అప్పటి అవసరాలకు పరిపడినంతగా మాత్రమే త్రవ్వారు. తూములెడల్పు అప్పటిదూములకుపరిపడినంతగామాత్రమే వుంచారు. కాల్వక్రమేణా మెట్ట భూములను మాగాణిగా మార్చిన తరువాత ఆ తూములు వెడల్పులోకావి. మారిన విషయాలలోకాని తూము మార్చిడి పెరిగిన నిష్పత్తిలో పెరగడం జరగలేదు. దీ

గుడివాడ మునిసిపాలిటీ

(A1 7667/73 D/ 4-1-74)

1965 సం॥పు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టమునందలి సెక్షన్ 81 (2) ననుసరించి ప్రకటన

1965 సం॥పు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము నందలి సెక్షన్ 81 (2) ననుసరించి ఇందుమూలంగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా 4-1-74 వ తేదీ 55వ నెంబరు గల గుడివాడ పురపాలక సంఘమువారి తీర్మానములో ది 1-4-1974 నుండి గుడివాడ పురపాలక సంఘ పరిహద్దులలో గల అన్ని భవనములు, ఖాళీస్థలములు మరియు వ్యవసాయము కొరకు ప్రత్యేకముగా ఉపయోగించబడు భూములపై 1920 సం॥పు ప్రాథమిక విద్యా చట్టములోని సెక్షను 35 ననుసరించి ఇంతవరకు విధించబడుచున్న విద్యా పన్ను, శరీదిగువ నమోదు కాబడిన రేట్ల ప్రకారము సవరించి విధించుటకుగాను నిర్ణయింపబడినది. ఈ విధముగా నిర్ణయించిన రేట్ల ప్రకారము విద్యా పన్ను విధించు విషయములో ఏవైనా అక్షేపణలు, సలహాలు, అభ్యంతరములున్న యెడల, ఈ ప్రకటన తేదీ నుండి 30 దినములలోపల ప్రాంతీయార్యకముగా గుడివాడ మునిసిపల్ కమీషనరుగారికి మరియు స్పెషల్ ఆఫీసరుగారికి దాఖలు చేసికొనవచ్చును సకాలములో అందని ఆక్షేపణగాని, అభ్యంతరముగాని, సలహాలుగాని విచారించబడవు

విద్యా పన్ను

మునిసిపల్ పరిహద్దులలోవున్న భవనములపైనను, ఖాళీ స్థలములపైనను, వ్యవసాయమునకై ఉపయోగించుబడు భూములపైనను, మరియు ఆస్తి విలువపై 1920 సం॥పు ప్రాథమిక విద్యాచట్టములోని 35 వ సెక్షను ప్రకారము 1-4-1974 నుండి విధించు విద్యా పన్ను రేట్లు.

వివరము	ప్రస్తుతము అమలులో వున్న విద్యాపన్ను	తేదీ 1-4-74 నుండి అమలులోనికి వచ్చు విద్యాపన్ను
1. అద్దె విలువపైవిధించు సందర్భములో భవనములు, ఖాళీ స్థలములు, వ్యవసాయపు భూములు	ఆస్తి పన్నులో రూపాయకు 10 పైసలు	సంవత్సరము అద్దె విలువపై సంవత్సరమునకు 5 శాతము (అర్ధ సంవత్సరమునకు 2½ శాతము)
2. ఆస్తి విలువపై విధించు సందర్భములో ఖాళీ స్థలములు మొదలగునవి.	—డిటో—	ఆస్తి విలువపై సంవత్సరమునకు 0.25 (1/4) శాతము (అర్ధ సంవత్సరమునకు 0.125 (1/8) శాతము)

(సం) పి. నాగేశ్వరరావు
కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు
గుడివాడ మునిసిపాలిటీ

గుడివాడ
ది. 1-4-1974

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన.

శ్రీ రామకృష్ణ ఓడ్రాస్ - పదాపరి అన్నవరపులంక. నెం. 1 కిరాబ్యూషన్ 1) ఇల్లరికం 2) అల్బారాయుడు 3) అమరజీవి 4) చదరంగం 5) విరుపేదలు. నెం.2లో రు 20,000లు గెలవండి. వివరాలు: ది.11-1-74 ఆంధ్రజ్యోతి "పిక్లీ"లో చూడండి

టెండరు నోటీసు

గ్రామ పంచాయితీ కార్యాలయం,
తిరువూరు, కృష్ణాజిల్లా.

అర్ ఓ సి నెం 8/74ఎ2 ది 4-1-74

కృష్ణాజిల్లా తిరువూరు గ్రామ పంచాయతీ యొక్క ఆరోగ్య సిబ్బందికి 1973-74సం॥నకు కావలసిన దెప్పీ కాటీ యూనిఫారము దుస్తులు కుట్టి మరియు వాదరషీలు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు ది. 19-1-74 వ తేదీ శనివారము సాయంత్రం గం. 4.00 లకు ఈ క్రింద సంతకము చేసినవారికే గాని లేక వారి అనుమతిపొందినవారికేగాని స్వీకరింపబడును. టెండరు డిపాజిట్టు రు 50/-లు చెల్లించవలెను. పదరు టెండర్లు అదేరోజు సాయంత్రం గం. 4-30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరవబడును. మిగిలిన వివరములు ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకొనవచ్చును.

ది 4-1-74 కార్యనిర్వహణాధికారి,
తిరువూరు గ్రామ పంచాయితీ.

టెండరు నోటీసు

వల్లభల్లి గ్రామ పంచాయితీ
Roc No. /68/73 A2
dated 4 1-74

కృష్ణా జిల్లా దివి తాలూకా వలభల్లి గ్రామ పంచాయతీలో ఈ దిగువ పనులు చేయుటకు మరియు వస్తువులు సప్లయి చేయుటకు ఈ దిగువ పంచకములు చేసిన వారికి ది 18-1-74 తేదీ సాయంత్రము 3-30 గంటలవరకు సీల్డు టెండర్లు స్వీకరించబడి తిరిగి అదే రోజు సాయంత్రము 4-00 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షములో విప్పి తెరవబడును. టెండరు షరతులు, ఇతర వివరములు ఆఫీసు పని చేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

1. రు. 31,800/-విలువగల 3 తారురోడ్లు చేయుట. ఎస్టిమేటు మొత్తమునకు రు. 5% డిపాజిట్టు.
2. 1973-74 సం॥నకు సివియల్ పిల్బందికి దుస్తులు సప్లయి చేయుట. డిపాజిట్టు: రు. 60/-
3. 1973-74 సం॥నకు సివియల్ పిల్బందికి చెప్పులు సప్లయి చేయుట. డిపాజిట్టు: రు. 10/-
4. నైటు పాయిల్ లీర్ బూట్స్ 3 సప్లయి చేయుట. డిపాజిట్టు: రు. 20/-
5. ఒక ఎద్దుచే లాగబడు రబ్బీషు కొట్టు పైదుబండి చేతి చక్రంతో సప్లయి చేయుట. డిపాజిట్టు: రు. 60/-

షరా:- 1వ అయిటమునకు ఈ పంచాయతీ రికమెండు కాంట్రాక్టర్లనుండి మాత్రమే టెండర్లు స్వీకరింపబడును.
5వ అయిటమునకు బండిపై జులు, బాటి రేట్లు ఉదహరించవలయును.

(సం) పి. రామమోహనరావు, బి ఏ.
కార్యనిర్వహణాధికారి

నోటిఫికేషన్

కొత్తగూడెం నోటిఫైడ్ ఏరియా కమిటీ

కొత్తగూడెంలోని రోజువారీ మరియు వారపు మార్కెట్లలో ఫీజు వసూలు చేసుకొనే హక్కు 21-1-1974 తేదీ మధ్యాహ్నం గం॥ 3 00 లకు వేలం చేయబడును. దిగువ తెలియపర్చబడిన మార్కెట్లు వేలంలో పెట్టబడును.

1 చిన్నబజార్, నేతాజీ రోడ్డు మార్కెట్టు బిల్లిపిట్ మార్కెట్ మరియు పైన పేర్కొన్న అన్ని మార్కెట్లలోని రోడ్డు మార్గాలు
2. హెడ్ ఆఫీసువద్ద వున్న వారపు మార్కెటు.
3 మార్కెటులోని రోడ్డు మార్గములతో కలుపుకొని రామవరం మార్కెట్.

మునిసిపల్ కమిషనర్.

అప్పు దరఖాస్తు నోటీసు

రామచంద్రపురం మునిసిపాలిటీ

రామచంద్రపురం మునిసిపాలిటీకి సంబంధించిన సర్వే నెం. 259 లో గల స్వంత స్థలములో ఇండ్లు కట్టుటకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారివద్ద రు. 93,600/-లు ఋణముకోరగా ప్రభుత్వమువారు మంజూరు చేయుటకు ప్రతిపాదించియున్నారు. పదరు అప్పును తీసుకొనుటకు పురపాలక సంఘము వారు తమ తీర్మానము నెం. 187 రు తేదీ 7-1-1974 లో తీర్మానించి యున్నారు పై తెలిపిన విషయమునందు ఎవరికైనా ఏమ ఆక్షేపణ ఉన్నయెడల ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి ఒక వారము రోజులలోగా తమ ఆక్షేపణలను రామచంద్రపురం మునిసిపల్ కమిషనరు మరియు స్పెషలు ఆఫీసరు వారికి తెలియజేయుగోరుచున్నది. గడువులో చేరని ఆక్షేపణలు కౌన్సిలువారిచే ఆలోచింపబడవు

(సం) జి రాజశేఖరగుప్త,
రామచంద్రపురం } కమీషనరు అండ్
ది. 7-1-1974 } స్పెషలాఫీసరు

టెండరు నోటీసు

అర్ ఓ సి నెం. 28/73 తేదీ 7-1-74
గ్రామ పంచాయతీ కార్యాలయము.
కాకుమాను.

గుంటూరు జిల్లా దాచేపల్లి తాలూకా కాకుమాను గ్రామ పంచాయతీ ఏరియాలో ఈ దిగువ నుదహరించిన రోడ్డు పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ది 21-1-74 సాయంత్రం 3-00 గంటల వరకు తీసుకొనబడి హాజరైన టెండరుదార్ల సమక్షమున అదేరోజు సాయంత్రం గం 3-00 లకు తెరవబడును. నూటికి రు 5-00 ల వంతున డిపాజిటు చెల్లింపవలెను. డిపాజిట్టులే టెండర్లు నిరాకరింపబడును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

1. పంచాయతీ ఏరియాలోని తొమ్మిది బజార్లకు గ్రావెలు తోలి రోడ్డు వేయుట. ఎస్టిమేటు విలువ రూ 40,730-00

(సం) వి. చంద్రారెడ్డి
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
గ్రామ పంచాయతీ.
కాకుమాను, గుంటూరు జిల్లా.

తూర్పు గోదావరి జిల్లా గ్రామంలో అగ్ని ప్రమాదం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, జనవరి 9— తూర్పు గోదావరి జిల్లా, ప్రత్తిపాడు తాలూకాలోని ముంగళపూడి గ్రామంలో సంభవించిన అగ్ని ప్రమాదంలో 15 గృహాలు కాలిపోయి, 19 కుటుంబాలవారు నిరాశ్రయులయ్యారు. నష్టం పది వేల రూపాయలు వుంటుందని అంచనా. ప్రత్తిపాడు తహసీల్దారు శ్రీ ఎం దాబూరావు ప్రమాదస్థలానికివెళ్ళి బాధితుల ఆహార, వసతిసౌకర్యాలు చూశారు

పెద్దాపురం డిప్యూటీ కలెక్టర్ అగ్ని బాధితులు తమ ఇండ్లు పునర్నిర్మించు కొనడానికి ఒక్కొక్కరికి 100 రూపాయల చొప్పున 1900 రూపాయలు మంజూరు చేశారు. తహసీల్దారు ఆస్తినష్టము బాధితులకు అందజేశారు

తిరుపతికి రైల్వేమంత్రి రాక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, జనవరి 9— తిరుపతి-కడప్పాడి మధ్య మీటర్‌గేజ్ మార్గాన్ని బ్రాడ్‌గేజ్‌గా మార్చడం మీటర్‌గేజ్ మార్గాలను బ్రాడ్‌గేజ్‌గా మార్చే కార్యక్రమం ప్రారంభించి నప్పుడు చేపట్టడం జరుగగలదని కేంద్ర రైల్వే మంత్రి శ్రీ మిశ్రా విన్న ఇక్కడి చెప్పారు.

మొన్న ఇక్కడకు వచ్చిన కేంద్ర మంత్రి తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించి, పూజలు చేశారు.

టి టి డి. దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యుడు శ్రీ కన్నారావు ఒక మెమోరాండం సమర్పిస్తూ తిరుపతిలో ఓవర్‌బ్రిడ్జి నిర్మించ వలసిన అవసరతను వెల్లడించారు.

డా॥ రాయ్
సుప్రసిద్ధ రోగముల
నివారణ నిపుణులు.

ఆనందము లేనిదే జీవితము లేదు

జీవితానందము అనుభవించలేనివారు మీయొక్క 23 సంవత్సరముల అనుభవముతో తయారు చేసిన మందులను వాడి జీవిత సంపూర్ణ ఆనందము అనుభవించండి నరముల బలహీనత అమెరికన్ మిషనరీలద్వారా బాగుచేయబడును

రాయ్ మెడికల్ హాల్

గాంధీనగరం—విజయవాడ-3 ఫోన్: 74658

సంప్రదించు వేళలు: ఉ॥ 8-00నుండి రాత్రి 9-30వరకు
[ఆదివారం కూడా ఆస్పత్రి పనిచేయును]

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు : ప్రాజెక్ట్స్ వింగ్)

టెండరు నోటీసు

నెం. 1/74-75 తే. 11-12-1973

నల్గొండ జిల్లా, విజయపురి నార్త్, హిల్ కాలనీలోని కమల నెహ్రూ హాస్పిటల్‌లోని ఇన్‌స్పెక్షన్స్ కొరకు 1974-75 సంవత్సర కాలమునకు దిగువ గ్రూపులకు ఆహార సామగ్రి మరియు ఆహారేతర సామగ్రి సప్లయి చేయుటకుగాను సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

1.	గ్రూపు	I	కూరగాయలు
2.	గ్రూపు	II	పండు
3.	గ్రూపు	III	రొట్టె మరియు ఇడ్లీలు
4.	గ్రూపు	IV	మాంసం చేపలు మరియు గ్రుడ్లు
5.	గ్రూపు	V	పాలు
6	గ్రూపు	VI	వంటచెరకు, బొగ్గు
7	గ్రూపు	VII	ఆహార సామగ్రి
8	గ్రూపు	VIII	ఆహారేతర సామగ్రి

టెండరు షెడ్యూళ్ళకు ప్రతి గ్రూపునకు రు 5.18 పైసలు చెల్లించి, సూపరింటెండెంట్, కమల నెహ్రూ హాస్పిటల్, హిల్ కాలనీ, విజయపురి నార్త్, నల్గొండజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి నుండి 11-1-1974 నుంచి 22-1-1974 వరకు హాస్పిటల్ పని చేయు అన్ని కొలతలను పొందవచ్చును. టెండరు షెడ్యూళ్ళకొరకు దరఖాస్తులు పీను కొనుటకు ఆఖరుతేది 22-1-1974 అయివున్నది.

సీలువేసిన టెండర్లు సూపరింటెండెంట్, కమల నెహ్రూ హాస్పిటల్, హిల్ కాలనీ వారిచే 29-1-1974 తేది సాయంత్రం గం॥ 4-00 ల వరకు తీసుకోబడి తిరిగి అదే రోజు సాయంత్రం గం॥ 4-15 లకు తెరవబడును.

(సం) టి. సూర్యప్రకాశరావు.
సూపరింటెండెంట్,
కమల నెహ్రూ హాస్పిటల్.

వివాహ శుభాకాంక్షలు

అమె మౌన అంగీకారం

ఆమెకు తెలుసు ఆయన తప్పు చేయడని. గ్వాలియర్ సూటింగు ధరించే! ఆయన సాధారణ వ్యక్తి కాదు. ఆయనకు ఆమె మౌనాంగీకారం లభించింది.

గ్వాలియర్ సూటింగ్ GR

ఆర్టెక్స్

జె. డి. హాస్పిటల్ రోడ్, విజయవాడ.

జెమిని సమర్పించు

కన్నవారి కలలు

ఉత్కృష్ట కళాఖండం

రేపే విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం!

అలంకార్ థియేటర్	—	విజయవాడ
శ్రీ లీలా మహల్	—	విజయవాడ
శ్రీ సరస్వతి పిక్చర్ ప్యాలెస్	—	గుంటూరు
శ్రీ లీలా మహల్	—	గుంటూరు
ఊర్వశి థియేటర్	—	రాజమండ్రి
విజయ టాకీస్	—	రాజమండ్రి
మినర్వా టాకీస్	—	కాకినాడ
శ్రీనివాస మహల్	—	నెల్లూరు
శ్రీ లీలా మహల్	—	నెల్లూరు
యస్.సి.యస్. థియేటర్	—	విజయనగరం
శ్రీ వెంకట్రామా టాకీస్	—	భీమవరం
శ్రీ గోపాలకృష్ణా టాకీస్	—	ఏలూరు
కృష్ణ కిషోర్ టాకీస్	—	మచిలీపట్నం
నవరత్న థియేటర్	—	మచిలీపట్నం
శ్రీ సత్యనారాయణ టాకీస్	—	తెనాలి
శ్రీ వెంకటేశ్వర థియేటర్	—	గుడివాడ
మురళీ టాకీస్	—	శ్రీకాకుళం
శ్రీ ప్రమీల మహల్	—	అనకాపల్లి
పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్	—	పార్వతీపురం
శ్రీ వెంకటేశ్వర డీలక్స్ థియేటర్	—	అమలాపురం
పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్	—	తణుకు
శ్రీ వెంకట్రామా థియేటర్	—	తాడేపల్లిగూడెం
శ్రీనివాస డీలక్స్ థియేటర్	—	ఒంగోలు
భవానీ థియేటర్	—	చీరాల
రమేష్ థియేటర్	—	కడప
విక్టరీ టాకీస్	—	కర్నూలు
శ్రీ రఘువీర టాకీస్	—	అనంతపురం
రామ్ రాజ్ టాకీస్	—	తిరుపతి
రాయల్ పిక్చర్ ప్యాలెస్	—	బళ్ళారి
లక్ష్మీ టాకీస్	—	చిత్తూరు
ప్రసాద్ థియేటర్	—	గుంటకల్
బసంత్ టాకీస్	—	హైద్రాబాద్
కీగల్ టాకీస్	—	హైద్రాబాద్
చిత్రాంజి	—	సికింద్రాబాద్
లక్ష్మీ టాకీస్	—	వరంగల్
సుందర్ టాకీస్	—	ఖమ్మంమెట్
జయా మహల్	—	పర్లాకిమిడి

త్వరలో — విశాఖపట్టణం

ఆంధ్రజ్యోతి వచిత్ర వారపత్రిక చదవండి.

రేపే విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం!

విజయవాడ	—	వినోదా పిక్చర్ ప్యాలెస్
విజయవాడ(పటమట)	—	శ్రీ దుర్గా మహల్
గుంటూరు	—	లిబర్టీ థియేటర్
విశాఖపట్నం	—	రాజేశ్వరీ కళామందిర్
రాజమండ్రి	—	శ్యామలా టాకీస్
కాకినాడ	—	పద్మనాభ టాకీస్
నెల్లూరు	—	కనక మహల్
తెనాలి	—	అలంకార్ టాకీస్
విజయనగరం	—	శ్రీకృష్ణ సినిమా
ఏలూరు	—	రమా మహల్
భీమవరం	—	పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్
మచిలీపట్నం	—	నటరాజ్ పిక్చర్ ప్యాలెస్
గుడివాడ	—	నీలా మహల్
తణుకు	—	నరేంద్ర చిత్రమందిర్
ఒంగోలు	—	శ్రీరామ్ పిక్చర్ ప్యాలెస్
అమలాపురం	—	లీలామహల్
తాడేపల్లిగూడెం	—	ప్రభాత టాకీస్
చీరాల	—	గోపాలకృష్ణ టాకీస్
అనకాపల్లి	—	రాజా పిక్చర్ ప్యాలెస్
బొబ్బిలి	—	లక్ష్మీ పిక్చర్ ప్యాలెస్
శ్రీకాకుళం	—	సూర్య మహల్
పిఠాపురం	—	శ్రీ రామ థియేటర్

★ ★ ★ ★

హైదరాబాదు	—	శాంతి (ఏ. సి.)
సికిందరాబాద్	—	ప్లాజా
వరంగల్లు	—	శ్రీనివాస
ఖమ్మం	—	అంబె పిక్చర్ ప్యాలెస్
మహబూబ్‌నగర్	—	అశోక్ టాకీస్
హనుమకొండ	—	అలంకార్

★ ★ ★ ★

తిరుపతి	—	వి. వి. మహల్
కర్నూలు	—	ఆనంద్ టాకీస్ (ఏ.సి.)
అనంతపూర్	—	నీలం థియేటర్
బళ్ళారి	—	ముబారక్ టాకీస్
కడప	—	వెంకటేశ్వర పిక్చర్ ప్యాలెస్

డాల్టన్ సమర్పించు

జీవితరంగము

దర్శకత్వం: బి.డి.ప్రసాద్
సంగీతం: గుణసిద్ధి నాగేశ్వరరావు

లక్ష్మీ ఫిలింస్

సీడెడ్ లీజు రైట్స్ — ఆనంద్ పిక్చర్స్, కర్నూలు







శ్రీకాశవాణి

శుక్రవారం, జనవరి 11

విజయవాడ

ఉ॥ 9-04 లాల్గుడి జయరామన్ వంద రచన కీర్తనలు: పంపర్యాన: లాల్గుడి జి జయరామన్. మ॥ 11.45 చిత్రతరంగిణి 12-05 అంబటిపూడి వేణు బందుసాహెబ్: వేణువు. 1-30 మహానగర్: స్కెచ్: రచన పి. రంగనాథ్. సా॥ 7-15 నెల్లూరుజిల్లాలో దాక్షా పరిసాగు: సంభాషణ. 8-10 ఈ దినవిషయాలు: మరునిముఖమే: రచన: రజని. పాడినవారు: వోలేటి.

హైదరాబాద్ — ఎ

ఉ॥ 8-20 ఎ మృణాళిని. సా॥ 6-20 విద్యా వ్యాప్తివల్ల కుటుంబంలో వచ్చే మార్పులు-ప్రవచనం: రాధాసుబ్రహ్మణ్యం. 8-30 జనంతాత్మ ఎం అన్నపూర్ణ. ఎ వి. నాచిత్రి.

హైదరాబాద్ — బి

ఉ॥ 9-00 ఎస్. ఎస్. దాల్‌ముకుంద్. మ॥ 1-45 వాద్యసంగీత. 2-20 పిల్లిగానె. 2-30 హేమలత. ముఖేష్. జగజీత్‌కౌర్. సా॥ 5-30 సుగం సంగీత్. 6-40 చైతన్య ప్రవంతి. 7-20 చిత్రసీమ. 8-35 బృందగానం: కాంతిమథూర్. బిరిసీరాయ్ చౌధరి

మద్రాస్—ఎ

ఉ॥ 7.25 దాలాపురం సుందరరామన్. ఉషా సేతురామన్. ఆ. వైదేహి. 7-45 టి వి. గోపాలకృష్ణన్: గాత్రం. 9-04 చిత్ర గానం. మ॥ 12-50 కె వి నారాయణస్వామి పి వి. శ్రీనివాస్. 1-30 ఎ కె వి. సెల్వరాజన్: క్లారినెట్. 2-30 టి. కె వెంకట్రామన్: గాత్రం. సా॥ 5-04 టి ఎస్ రాజకల్యాణపిళ్లై: నాదస్వరం. 8-15 ఎం. తంబ్రి కేటన్: ఎడ్యుటన్. 9-30 కెమ్మంగుడి ఆర్. శ్రీనివాసఅయ్యర్. టి. ఎన్. కృష్ణన్: వయొలిన్. వేలూర్ రామభద్రన్: మృదంగం. కె. ఎమ్. వైద్యనాథన్: ఘటం.

మద్రాస్ - బి

మ॥ 12-40 నా కథ. వంటి కథ-ప్రవచనం-దాశరథి ఏ జయకుమార్. 1-04 పాశ్చాత్యసంగీతం. 9 15 స్పాట్‌లైట్. 9-30 పాశ్చాత్య సంగీతం.





Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10.
Editor : Narla Ven kateswara Rao.